# ఎంపీ వద్దిరాజు నల్లబెల్లిలో పెద్దికి ఘనంగా నివాళి

## పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్

## కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా



నల్లబెల్లి, ఆగస్టు 9 (వాయిస్ టుడే న్యూస్): బీఆర్ఎస్ అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి లిలికల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్)లిలి తన ఉద్యమ సహచరుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, దివంగత లిలిపెద్ది సుదర్శన్‌రెడ్డిలిలి కుటుంబ సభ్యులను ఆదివారం నల్లబెల్లిలో పరామర్శించారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన కేసీఆర్.. అనంతరం ఆయన తల్లి, సతీమణి లిలిస్వప్నలిలి, కుమారుడు, కుమార్తె, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్యపడవద్దని, పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. కేసీఆర్ వెంట బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు లిలిఎంపీ వద్దిరాజు రవిచంద్రలిలి, శాసనమండలిలో ప్రతిపక్ష నేత లిలిసిరికొండ మధుసూదనాచారిలిలి, మాజీ మంత్రులు లిలిడాక్టర్ తాటికొండ రాజయ్య, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిలిలి, ఎమ్మెల్యేలు లిలిడాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డిలిలి, ఎమ్మెల్సీలు లిలిపోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావులిలి తదితర ప్రముఖులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కూడా దివంగత పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతి బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ ఉద్యమ సహచరులకు తీరని లోటని ఆయన పేర్కొన్నారు.



## సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు

### కృష్ణ మహేష్ సేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

పాల్వంచ, ఆగస్టు 9: (వాయిస్ టుడే) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ సినీ నటుడు సూపర్ స్టార్ మహేష్ బాబు 51వ జన్మదిన వేడుకలను పాల్వంచలో కృష్ణ మహేష్ సేన ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఉదయం కొత్తగూడెంలోని పూర్ణ థియేటర్‌లో ప్రదర్శించిన మహేష్ బాబు బర్త్‌డే స్పెషల్ షో 'దూకుడు' చిత్రాన్ని వీక్షించేందుకు పాల్వంచ నుంచి వందలాది మంది అభిమానులు తరలివెళ్లారు. అనంతరం పాల్వంచ 43వ డివిజన్‌లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేశారు. తదుపరి పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ వైద్యురాలు డాక్టర్ రమ్యతో కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేయడంతో పాటు వారి సహాయకులు, పేదలు, ఆసుపత్రి సిబ్బందికి భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మహేష్ సేన జిల్లా అధ్యక్షుడు కనగాల రాంబాబు, ఉపాధ్యక్షుడు రాపాక కాంతరాజు, పాల్వంచ కృష్ణ మహేష్ సేన బాధ్యులు మసూద్, కాంపాటి ప్రసాద్, వీరభద్రం, కాంపాటి మహేష్, నాగరాజు, అప్పు, సారయ్య, సురేష్, రాజు, నవీన్, సాయి, ఈశ్వర్, రాజేష్, రఫి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారంలో యువత ముందుండాలి

### యువతే కాంగ్రెస్ పార్టీకి బలం

### జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్

రాయికల్ ,(వాయిస్ టుడే): ప్రజా సమస్యల పరిష్కారంలో యువత ముందుండాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్ అన్నారు.ఆదివారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో యువత క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ యువతకు ప్రాధాన్యతనిస్తూ రాజకీయాల్లో మంచి అవకాశాలు కల్పిస్తోందన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడంలో యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. యువతకు విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బలుసు సాయికుమార్, జగిత్యాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్నే భూమరెడ్డి,జగిత్యాల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బొద్దుల శివ కుమార్,కో ఆప్షన్ ఇర్ఫాన్,రాయికల్ పట్టణ యూత్ నాయకులు కాశవేణి రాజేష్,పడిగేల నరసింహ, కొత్తపెల్లి అరవింద్,ఇప్ప శ్రీకాంత్ ,కటకం సాయి,నివాస్,అబ్బాస్, రమేష్,సంజీవ్, రాజేష్ ,యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆషాఢమాస గోరింటాకు--గాజుల పండుగ మహోత్సవం



రాయికల్ (, వాయిస్ టుడే,): రాయికల్ పట్టణం లోని కేశవ నగర్ పద్మశాలి యువజన సంఘము ఆధ్వర్యంలో ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని మహిళల సాంప్రదాయానికి ప్రతీకగా నిర్వహించిన గోరింటాకు--గాజుల పండుగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గోరింటాకు పెట్టుకుని, గాజులు ధరించి ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. ఆషాఢమాసంలో గోరింటాకు పెట్టుకోవడం, గాజులు ధరించడం ఆనవాయితీగా వస్తోందని, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు ఎలిగేటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బొమ్మ కంటి నాగరాజ్, ప్రధాన కార్యదర్శి గంట్యాల ప్రవీణ్, కోశాధికారి మామిడాల మహేష్, ఆడెపు నర్సయ్య కౌన్సిలర్ ఎలిగేటి లతీక అనిల్, వేముల మౌనిక రాము మహిళలు, యువతులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. సాంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుతూ మహిళల ఐక్యతను చాటిన ఈ గోరింటాకు--గాజుల పండుగ అందరినీ ఆకట్టుకుంది.

## పద్మశాలి సంఘ భవన ప్రారంభోత్సవం

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ మండలం భూపతిపూర్ లో పద్మశాలి సేవా సంఘ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం సంఘ నిర్మాణానికి సహకరించిన దాతలను, సంఘ పెద్దమనుషులు, అతిథులను ఘనంగా సన్మానించుకొని పద్మశాలి ఐక్యతను చాటారు. తరువాత అందరికి భోజన సదుపాయాలు కల్పించారు. కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘ అధ్యక్షుడు కట్కం సతీష్, రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవి, మిత్ర హాస్పిటల్ డాక్టర్ వాసాల శ్రీధర్, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, కట్కం రాజేశం, రాయికల్ పద్మశాలి అధ్యక్షులు బోగ రాజేశం, సామల్ల సతీష్, పాక్స్ ఛైర్మెన్ ముత్యం, పద్మశాలి నాయకులు జక్కుల రవీందర్, బొగ సత్తయ్య, వాసాల రమేష్, వెంకటాద్రి మధు, ప్రసాద్, మహేష్, రమేష్,రాజు మరియు పద్మశాలి సంఘ సభ్యులు, మహిళలు యువకులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ ఆదివాస దినోత్సవం..

రాయికల్( వాయిస్ టుడే): ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఆదివారం రోజున గ్రామ నాయక్ పోడ్ సంఘం ఆధ్వర్యంలో కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నిరటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివాసి జాతుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం గా నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, ఆత్మ చైర్మన్ కాట్పల్లి గంగారెడ్డి, వార్డు సభ్యులు బిచ్చల ధనంజయ్, నాయకులు, ఉత్కం సాయ గౌడ్, సామల వేణు, రాజేందర్ గౌడ్,ఏలేటి జలంధర్ రెడ్డి, మరి పెల్లి శ్రీనివాస్ గౌడ్, కనపర్తి శ్రీనివాస్, గ్రామ సేవా సమితి కార్యవర్గ సభ్యులు, నాయక పోడ్ సంఘ అధ్యక్షులు గోపి ప్రసాద్, చుంచు రాజేందర్, బొమ్మెన ముత్తన్న, సంఘ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

## దాడులకు నిరసనగా వైద్యుల అభయ డే ర్యాలీ

భద్రాచలం, ఆగస్టు 09: దేశవ్యాప్తం గా అనేక ప్రాంతాల్లో వైద్యులపై జరుగుతున్న దాడులను స్థానిక మహిళా వైద్యులు తీవ్రం గా ఖండించారు. ఈ దాడులను నిరశిస్తూ గైనకాలజిస్ట్ సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం లో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. పశ్చిమ బెంగాల్ లో విధి నిర్వహణ లో ఉన్న మహిళా వైద్యురాలుని హత్య చేయటాన్ని తీవ్రం గా ఖండించారు. ఆమె ప్రథమ వర్ధంతి సందర్భంగా గైనకాలజిస్ట్ లపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ భద్రాచలం పట్టణంలో. "అభయ్ డే " పేరుతో నిరసన ర్యాలీ నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గైనకాలజిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గైనకాలజిస్ట్ సంఘం నాయకులు డాక్టర్ జయ భారతి, చల్లగుల్ల స్పందన, డాక్టర్ సరోజ, డాక్టర్ భార్గవి, డాక్టర్ పూజ, డాక్టర్ అలీనా, వివిధ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పట్లోళ్ళ.నాగిరెడ్డి



ఝరాసంగం ఆగస్టు09 (వాయిస్ టుడే) : యూత్ కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని పట్టణంలోని సుభాష్ గంజ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన జహీరాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు పట్లోళ్ళ.నాగిరెడ్డి.అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం అసెంబ్లీ అధ్యక్షులు పట్లోళ్ళ.నాగిరెడ్డి మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును నిర్మించడంలో యువత పాత్ర అత్యంత కీలకమని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ యువతకు ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.యువజన కాంగ్రెస్ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,నరేష్ బబ్లూ,అసెంబ్లీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,యన్.యస్.యూఐ అసెంబ్లీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ఆయా మండలాల అధ్యక్షులు సునీల్,రాఘవేందర్ మరియు ఉపాధ్యక్షులు సమి,యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ రెడ్డి, రాంచంద్రా రెడ్డి,సొయల్,అక్బర్,కుమ్మరి రాజు మరియు యూత్ కాంగ్రెస్ జిల్లా,అసెంబ్లీ,మండల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 09: ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా నిర్మల్ పట్టణంలోని కొమరం భీమ్, రాంజీ గోండు విగ్రహాలకు పూలు చల్లి నివాళులర్పించి జల్ జంగిల్ జమీన్ ఆదివాసుల హక్కు అని నినదించారు. ఆదివాసుల హక్కులను ప్రభుత్వాలు కాపాడాలని ఆదివాసులు నేటికీ కరెంటు రోడ్డు మంచినీటి సౌకర్యం లేకుండా అనేకమంది నివసిస్తున్నారని వాళ్ళందరికీ సరైన సదుపాయాలు కల్పించి వాళ్ళ హక్కులను కాపాడాలని ఆదివాసుల హక్కుల కోసం వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి ,జిల్లా సహాయ కార్యదర్శి లికే శ్రీనివాస్ నాయకులు నాగుల నర్సా గౌడ్ చింతకుంట శంకర్లు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే రామారావు పటేల్‌ని సన్మానించిన మన్మదు గంగపుత్రులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఆగస్టు 09: నిర్మల్ జిల్లా:లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామంలో గంగా మాత ఆలయానికి ఎన్నో ఏళ్లుగా విద్యుత్ సరఫరా లేకపోవడం, పలు సమస్యలు ఉండడంతో సమస్యను పరిష్కరించినందుకు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో భైంసా లో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ను శాలువా తో సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఆలయ ప్రహరీ గోడకు విధులు మంజూరు చేయిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, నాయకులు గంగారెడ్డి, పృథ్వీ పటేల్, వెంగల్ రావ్ గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## నిర్మల్ బుద్ధ విహార్‌లో జరిగిన ప్రత్యేకమైన వర్షవాష్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఆగస్టు 09: నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫినగర్ లో గల శ్యామ్ ఘడ్ కోట ముందర గల నిర్మల్ బుద్ధ విహార్ లో 3 నెలలు జరిగే వర్ష వాష్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు ప్రత్యేకమైన బుద్ధవందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా గౌతమ బుద్ధుడు విగ్రహానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూల మాలలు వేసి పంచశీల ప్రార్థన బుద్ధ వందన చేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధ విహార్ కమిటీ అధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి మధుకర్ మునేశ్వర్, ఉపాధ్యక్షులు రావుల గంగన్న, సలహాదారులు భీమ్ రావు, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు కొంతం మురళీధర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈరోల పురుషోత్తం, బుద్ధ విహార్ కమిటీ కార్యవర్గ సభ్యులు భగత్ నారాయణ, కల్లూరు సాయన్న, క్రాంతి కుమార్, కామెర మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.




## ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఖానాపూర్ లో కొమురం భీం విగ్రహానికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఆగస్టు 09: ఖానాపూర్ : ఖానాపూర్ మండలం చౌరస్తా వద్ద ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పోరాట వీరుడు కొమురం భీం విగ్రహానికి ఘన నివాళి అర్పించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ .టెంకాయ కొట్టి,పూల మాల వేసి నివాళి అర్పించారు,ఆదివాసీ నాయకులతో కలిసి నినాదాలు చేశారు.ఆదివాసీల హక్కులకై ఎందరో అమరవీరులు,ప్రాణ త్యాగాలు చేశారని జల్,జంగల్, జమీన్ సాధన కొరకు చేసిన యూదుడు కొమురం భీం అని ఎమ్మెల్యే పేర్కొన్నార్.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ కాంగ్రెస్ నాయకులు,ఆదివాసీ సంఘ నాయకులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.